




# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

శనివారం,
మార్చి 7, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# యుద్ధ జ్వాలలు

- లెబనాన్‌లో హెజ్బొల్లా స్థావరాలపై బాంబుల వర్షం
- ఇరాన్ డ్రోన్ వాహక నౌకపై అమెరికా దాడి
- ప్రతీకారంగా గల్ఫ్ దేశాలపై ఇరాన్ క్షిపణులు, డ్రోన్లు
- లొంగిపోవాలని అమెరికా హెచ్చరికలు
- ప్రాంతమంతా ఉద్రిక్త పరిస్థితులు

## టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ యుద్ధవిమానాల దాడులు





పశ్చిమాసియాలో యుద్ధ ఉద్రిక్తతలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. ఇరాన్ సైనిక శక్తిని బలహీనపరచాలనే ఉద్దేశంతో అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడులను కొనసాగిస్తున్నాయి. దీనికి ప్రతిగా ఇరాన్ కూడా క్షిపణులు, డ్రోన్లతో దాడులను తీవ్రతరం చేస్తోంది. దీంతో మొత్తం ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. యుద్ధం ఏడో రోజుకు చేరిన నేపథ్యంలో ఇజ్రాయెల్ యుద్ధవిమానాలు ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై భారీ దాడులకు దిగాయి. సుప్రీం నాయకుడి నివాస సముదాయంలో నిర్మించిన భూగర్భ బంకర్‌ను లక్ష్యంగా చేసుకొని బాంబులు విసిరినట్టు ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. అత్యవసర పరిస్థితుల్లో నాయకత్వాన్ని రక్షించేందుకు నిర్మించిన ఈ బంకర్‌లో కీలక సమావేశాల కోసం ప్రత్యేక గదులు ఉన్నాయని పేర్కొంది. దాడుల సమయంలో టెహ్రాన్ నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ పేలుళ్ల శబ్దాలు వినిపించాయి.

## లొంగిపోవడం తప్ప ఇరాన్‌కు మరో మార్గం లేదు: ట్రంప్

ఇరాన్ బేషరతుగా లొంగిపోతేనే
ఒప్పందం ఉంటుందన్న ట్రంప్
యుద్ధం ముగిశాక ఇరాన్‌కు
మంచి భవిష్యత్తు ఉంటుందని హామీ



# ప్రజల మద్దతుతో పాలన సాగిస్తున్నాం

## మీ అందరి మద్దతుతనే గెలిచాం

### మాటలు, మూటలతో గెలిచి రాలేదు

### మా వద్ద ఎలాంటి అక్రమ సంపాదనా లేదు

### వర్గీకరణ కోసం చేసిన పోరాటానికి మద్దతగా నిలిచా


### మాదిగ ఎంప్లాయిస్ సమన్వయ కమిటీ సమావేశంలో రేవంత్ రెడ్డి

చిత్తశుద్ధితో ప్రజాసమస్యలు పరిష్కరిస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజాపాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. శుక్రవారం హైదరాబాద్ శిల్పకళావేదికలో మాదిగ ఎంప్లాయిస్ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా సీఎం రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరయ్యారు.



హైదరాబాద్,మార్చి6 ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పుడున్నది మీరంతా కోరుకున్న ప్రభుత్వమని తెలిపారు. ఇది మీరంతా కష్టపడి తెచ్చుకున్న ప్రభుత్వమని పేర్కొన్నారు. ఎన్నికల్లో మీరంతా తమకు అండగా నిలబడ్డారని గుర్తు చేశారు. మార్పు కోసమే ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని వివరించారు. తమది పేదల పక్షపాత ప్రభుత్వమని సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. గత పాలకులు ఎన్నో అక్రమాలు చేశారని సీఎం రేవంత్ విమర్శించారు. గత ఎన్నికల్లో తాము మాటలు, మూటలతో గెలవలేదని కుండబద్దలు కొట్టారు. కేవలం ప్రజల మద్దతుతోనే తాము అధికారంలోకి వచ్చామని చెప్పారు.

## 13 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియా బ్యాన్



- సోషల్ మీడియాతో పిల్లలు నష్టపోవడానికి వీల్లేదు
- అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటాం
- 25 నూతన పాలసీలతో రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం
- 3 లక్షల మందికి ఉద్యోగాలు కూడా వచ్చే అవకాశం
- పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇచ్చి ప్రోత్సహిస్తున్నాం
- అసెంబ్లీలో ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చలో సిఎం బాబు




## లొంగిపోవడం తప్ప ఇరాన్‌కు మరో మార్గం లేదు: ట్రంప్

ఇరాన్ బేషరతుగా లొంగిపోతేనే
ఒప్పందం ఉంటుందన్న ట్రంప్
యుద్ధం ముగిశాక ఇరాన్‌కు






# ఏప్రిల్ నుంచి ఓటర్ల జాబితా మహా ప్రక్షాళన

### రాష్ట్రంలో ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకు సిద్ధమవుతున్న ఎన్నికల యంత్రాంగం

పశ్చిమాసియా ఉద్రిక్తతల ప్రభావం..

# 140కు పైగా విమానాల రద్దు

దేశవ్యాప్తంగా ప్రధాన విమానాశ్రయాల్లో
అంతర్జాతీయ సర్వీసుల నిలిపివేత



# సంతోష్ కుమార్ -శ్రీరామ్ మానస వారి నూతన గృహప్రవేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిషోర్‌కుమార్

### హాజరైన స్నేహ యూత్ 95-96 ఎస్ ఎస్ సి బ్యాచ్ సభ్యులు





ఎల్ బి నగర్ నాగోల్ వార్త మిర్రర్ ప్రతినిధి : ఎల్ బి నగర్ నాగోల్ స్నేహపురి కాలనీలోని త్రినేత్ర హోమ్స్ లో ప్రముఖ వ్యాపారవేత్త సంతోష్ కుమార్- శ్రీరామ్ మానస దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమాలకి హాజరైన చిన్ననాటి మిత్రులు సంస్థాన్ నారాయణపూర్ ఎస్ ఎస్ సి 95-96 బ్యాచ్ స్నేహ యూత్ సభ్యులు మాజీ తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్, కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి, పెద్ద గోని రమేష్ గౌడ్, హజహార్, బాలకృష్ణ, రాపర్తి హరిశంకర్, కుంభం శ్రీనివాస్ రెడ్డి, జక్కిడి శ్రీనివాసరెడ్డి, పాక సత్యనారాయణ యాదవ్, పోలోజు మధుసూదన్, పేరా శేఖర్ తదితరులు మిత్రుని నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరయ్యారు

# విద్యార్థులకు ఎగ్జామ్ పాయింట్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే

### వంజరి ప్రవీణ్ కరిపేకు అభినందనల వెల్లువ
### ప్రైవేట్ టీచర్లకు జీతాలు చెల్లిస్తున్న వంజరి



కాప్రా, వార్త మిర్రర్, మార్చ్ 6 : పరీక్షల సమయం దగ్గర పడుతున్న తరుణంలో విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాసేందుకు అనుకూలంగా ఉండేందుకు గాను ఎగ్జామ్ పాడ్స్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. మీర్పేట్ హౌసింగ్ బోర్డు డివిజన్ పరిధిలోని సెయింట్ పాల్ స్కూల్ లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. పరీక్షలు దగ్గర పడుతున్న సందర్భంగా డివిజన్ మాజీ అధ్యక్షులు వంజరి ప్రవీణ్ కరిపే సహకారంతో ప్రతి సంవత్సరం ఎగ్జామ్ పాడ్స్, జామెంట్రీ బాక్స్ లను విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహక కానుకగా అందజేయటం అభినందనీయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్లు జేరిపోతుల ప్రభుదాస్, గుండారపు శ్రీనివాస్ రెడ్డి, గొల్లూరి అంజయ్య లు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి పరీక్షలు దగ్గర పడుతున్న వేళ సమయం ఎక్కువ వెచ్చించి ఏకాగ్రతతో పరీక్షలకు సిద్ధం కావాలని, మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకుని రావాలని సూచించారు. విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తుకు మార్గం ఏర్పాటు చేసుకునే అవకాశం మీ చేతుల్లోనే ఉందని, చదువులో మీ సత్తాను మీరు నిరూపించుకునే సమయం ఇదే అని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేటు ఉపాధ్యాయులను ఏర్పాటు చేసి విద్యార్థులకు ఉన్నత విద్యను అందిస్తూ, స్థానిక నాయకుడు వంజరి ప్రవీణ్ కరిపే తన సొంత డబ్బులతో జీతాలు చెల్లించడం, విద్యార్థులకు పట్ల ఆయనకున్న సేవా నిరతిని కొనియాడారు. స్థానిక నాయకులు ఉల్లెం బాలరాజు, మల్లేష్ గౌడ్, దేవేందర్ కుమార్, వసంత రావు, వాసు చారి, నవీన్ గౌడ్, మధు ముదిరాజ్, రామకృష్ణ, కిరణ్, హరినాథ్ రెడ్డి, భూపాల్ గౌడ్, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.


# మాదక ద్రవ్యాల నిరోధక చర్యలపై అవగాహన

కాప్రా, వార్త మిర్రర్, మార్చ్ 7 : మాటక ద్రవ్యాల నిరోధక చర్యలపై కుషాయిగూడ పోలీస్ స్టేషన్ క్రైమ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విద్యార్థులకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు . కాపురాలోని ఆదిత్య నగర్ విజయ స్కూల్లో "మాదక ద్రవ్యాల నిరోధక చర్యలు " అనే అంశంపై అవగాహన సదస్సును పాఠశాల కరెస్పాండెంట్ కొప్పునూరు రాజేశ్వర్ సమక్షంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, కుషాయిగూడ క్రైమ్ విభాగానికి చెందిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకటేశ్వర్లు,సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సుధాకర్ రెడ్డిలు ఈ కార్యక్రమాన్ని పాఠశాల సమావేశ మండపంలో 9,10వ తరగతుల విద్యార్థుల నుద్దేశించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాలు మానవ శరీరానికి మిక్కిలి హాని కలిగించే పదార్థాలు. మాదక ద్రవ్యాల వాడకం ఒక ప్రమాదమైన వ్యసనం (అడిక్షన్).ఈనాటి యువతరాన్ని దారి మళ్ళించి చెడు మార్గాల్లో నడిపిస్తున్న దురలవాట్లలో మాదక ద్రవ్యాల వినియోగం తీవ్రమైనది. ధూమపానం,మద్యపానం వంటి వ్యసనాల కన్నా తీవ్రమైన ప్రభావకాలు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం 5.6 శాతం జనాభా అనగా 185 మిలియన్ల మంది ఇలా మాదక ద్రవ్యాలు వినియోగిస్తున్నట్లు తద్వారా యువతరంపై తీవ్ర ప్రభావం చూపి వినాశనానికి దారి తీస్తున్నాయని పేర్కొన్నారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి యువత చదువుకుని నవ సమాజ నిర్మాణ అభివృద్ధికి కృషి చేయాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీమతి కొప్పునూరు వీణ,ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి అద్దంకి పద్మావతి,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇది ఉత్తి దండగ ప్రచార పర్వం తప్ప మరొకటి కాదు: హరీశ్

### కాంగ్రెస్ ప్రభుత్వ 99 రోజుల ప్రణాళికపై హరీశ్ రావు విమర్శలు
### గతంలో ఇచ్చిన దరఖాస్తులు ఇంకా చెత్తబుట్టల్లోనే ఉన్నాయని వెల్లడి
### రైతు భరోసా ఇవ్వకుండా అన్నదాతలను నడిరోడ్డుపైకి తెచ్చారని ఆగ్రహం
### పాలన గాలికి వదిలి పబ్లిసిటీ పాకులాడుతున్నారని మండిపాటు



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'పై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం తాజాగా ప్రకటించిన 99 రోజుల యాక్షన్ ప్లాన్ కేవలం ఉత్తి దండగ ప్రచార పర్వమని, ఇది ప్రజలను మభ్యపెట్టే మరో నాటకమని ఆయన ఎద్దేవా చేశారు. దాదాపు 800 రోజుల పాలనలో (రెండున్నరేళ్లు) చేసిందేమీ లేక, ఇప్పుడు ప్రజల దృష్టిని మరల్చేందుకే రేవంత్ రెడ్డి సర్కార్ ఈ కొత్త డ్రామాకు తెరతీసిందని ఆరోపించారు. గతంలో రెండుసార్లు నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో ప్రజల నుంచి స్వీకరించిన లక్షలాది దరఖాస్తులు పరిష్కారానికి నోచుకోక ఇంకా చెత్తబుట్టల్లోనే మగ్గుతున్నాయని హరీశ్ రావు విమర్శించారు. ఆ దరఖాస్తులకే దిక్కులేదని, ఇప్పుడు మళ్లీ పది వారాల పాటు పది రకాల కార్యక్రమాలంటూ ప్రజలను మోసం చేయడం సిగ్గుచేటన్నారు. అమలుకు నోచుకోని ఆరు గ్యారెంటీలు, పాలనా వైఫల్యాలు, కోట్లు కొల్లగొట్టేందుకు చేసిన స్కాముల నుంచి తప్పించుకునేందుకే ఈ 'డైవర్షన్ ప్లాన్' రచించారని మండిపడ్డారు. మీ పాలనలో సగం కాలం పూర్తయినా ఇంకా ఎన్ని రోజులు ప్రచారాలతో నెట్టుకొస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో రైతుల దయనీయ స్థితిని ప్రస్తావిస్తూ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. పంట కోతల సమయం వచ్చినా ఈ సీజన్ రైతు భరోసా ఇవ్వలేదని, గత సీజన్ పంట బోనస్ ఎగ్గొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం యూరియా కూడా సరఫరా చేయలేక అన్నదాతలను నడిరోడ్డు మీదకు ఈడ్చారని, నమ్మించి గొంతుకోసిన ఈ మోసాల గురించి ఇప్పుడు గ్రామసభల్లో రైతులకు ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. అలాగే యువతకు మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మోసం చేశారని, జాబ్ క్యాలెండర్‌ను 'జాబ్ లెస్' క్యాలెండర్‌గా మార్చేశారని దుయ్యబట్టారు. మూసీ సుందరీకరణ పేరుతో లూటీకి ప్రాధాన్యత ఇస్తూ, నోటిఫికేషన్లను గాలికి వదిలేశారని విమర్శించారు. రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు మూలనపడ్డాయని, ఇప్పుడు నైపుణ్య శిక్షణ అంటూ కొత్త పాట పాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఆరోగ్యం, విద్య, గ్రామీణాభివృద్ధి అంటూ ప్రభుత్వం పేర్లు గొప్పగా చెబుతున్నా.. వాస్తవానికి ఆసుపత్రుల్లో మందులు లేక, బడుల్లో వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని హరీశ్ రావు గుర్తుచేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్లను క్లియర్ చేయడం, పారిశుద్ధ్యం నిర్వహించడం కనీస బాధ్యత అని, దానిని కూడా ఒక ఈవెంట్‌లా మార్చుకోవడం, గొప్పగా చెప్పుకోవడం ఈ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. సోలార్ విద్యుత్, పర్యావరణం, డ్రగ్స్ నియంత్రణ వంటి అంశాలన్నీ కేవలం పత్రికల్లో పబ్లిసిటీ కోసమే తప్ప, ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని స్పష్టం చేశారు. పాలనను గాలికి వదిలి పబ్లిసిటీ గారడీలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసేందుకు గ్రామ గ్రామాన ప్రజలు సిద్ధంగా ఉన్నారని హరీశ్ రావు హెచ్చరించారు.



# తెలంగాణ వసతిగృహ సంక్షేమ అధికారుల సంఘం డైరీ ఆవిష్కరణ

### ::: హాజరైన సూర్యాపేట జిల్లా వసతి గృహ సంక్షేమ సంఘం అధికారులు

సూర్యాపేట వార్త మిర్రర్ ప్రతినిధి : సూర్యాపేట జిల్లా కేంద్రంలో జిల్లా వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం 2026 డైరీ ఆవిష్కరణలో పాల్గొన్న (డి ఎస్ సి డి ఓ) దయానంద రాణి, (డి బి సి డి ఓ) నర్సింహులు, (డి టి డబ్ల్యూ ఓ కే) శంకర్, (టి.ఎన్జీవో ఎస్) యూనియన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు జెనీ మియా, ప్రధాన కార్యదర్శి దన్ను శ్యామ్, సూర్యాపేట డివిజన్ లతా, తుంగతుర్తి డివిజన్ తారాబాయి, జిల్లా సంక్షేమ అధికారుల సంఘం అధ్యక్షులు సి.హెచ్ పద్మ మరియు కార్యవర్గ సభ్యులు డైరీ ఆవిష్కరణలో పాల్గొన్నారు

# లొంగిపోవడం తప్ప ఇరాన్‌కు మరో మార్గం లేదు: ట్రంప్ తాజా వ్యాఖ్యలు

### ఇరాన్ బేషరతుగా లొంగిపోతేనే ఒప్పందం ఉంటుందన్న ట్రంప్
### యుద్ధం ముగిశాక ఇరాన్‌కు మంచి భవిష్యత్తు ఉంటుందని హామీ
### ట్రంప్ సరికొత్త నినాదం.. 'మేక్ ఇరాన్ గ్రేట్ అగైన్'
### హిందూ మహాసముద్రంలో ఇరాన్ యుద్ధనౌకను ముంచేసిన అమెరికా
### యుద్ధం దెబ్బకు 90 డాలర్లకు చేరిన ముడిచమురు ధరలు

ఇరాన్ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో ఎటువంటి ఒప్పందం జరగాలన్నా, ఆ దేశం బేషరతుగా లొంగిపోవడం మినహా మరో మార్గం లేదని తేల్చిచెప్పారు. ఈ మేరకు ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో ఒక పోస్ట్ చేశారు. "ఇరాన్ బేషరతుగా లొంగిపోవాలి! ఆ తర్వాత అక్కడ గొప్ప, ఆమోదయోగ్యమైన నాయకత్వం రావాలి. అప్పుడే మేము, మా మిత్రదేశాలు కలిసి ఇరాన్‌ను వినాశనం అంచుల నుంచి బయటకు తీసుకొస్తాం. ఇరాన్‌ను ఆర్థికంగా మునుపటి కంటే బలంగా తీర్చిదిద్దుతాం. ఇరాన్‌కు గొప్ప భవిష్యత్తు ఉంటుంది" అని ట్రంప్ పేర్కొన్నారు. అంతేకాకుండా తన ఎన్నికల నినాదాన్ని గుర్తుచేస్తూ.. "మేక్ ఇరాన్ గ్రేట్ అగైన్" అంటూ కొత్త నినాదాన్ని వినిపించారు. మరోవైపు అమెరికా-ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య యుద్ధం అత్యంత ప్రమాదకర స్థాయికి చేరుకుంది. క్షిపణి దాడులు, నావికాదళ దాడులతో మధ్యప్రాచ్యం అట్టుడుకుతోంది. ఇజ్రాయెల్ లెబనాన్‌లోని హిజ్బుల్లా లక్ష్యాలపై దాడులు విస్తృతం చేయగా, ఇరాన్ కూడా ఇజ్రాయెల్‌పై క్షిపణులతో విరుచుకుపడుతోంది. కొన్ని రోజుల కిందట హిందూ మహాసముద్రంలో ఇరాన్ యుద్ధనౌకను అమెరికా సబ్‌మెరైన్ దాడి చేసి ముంచేయడం ఉద్రిక్తతలను పతాక స్థాయికి చేర్చింది. ఈ యుద్ధంలో ఇప్పటివరకు ఇరాన్‌లో వెయ్యి మందికి పైగా మరణించగా, ఇజ్రాయెల్, లెబనాన్‌లలో డజన్ల కొద్దీ ప్రాణాలు కోల్పోయారు. టెహ్రాన్‌పై బాంబుల వర్షం కురుస్తుండటంతో వేలాది మంది రాజధానిని వదిలి పారిపోతున్నట్లు ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేసింది. ఇదిలా ఉండగా, ట్రంప్ యుద్ధ అధికారాలను నియంత్రించేందుకు చేసిన ప్రయత్నాలను వాషింగ్టన్‌లో సెనేట్ రిపబ్లికన్లు అడ్డుకున్నారు. ప్రస్తుతానికి అమెరికా బలగాలు నేరుగా రంగంలోకి దిగకపోయినా, భవిష్యత్తులో ఆ అవకాశాన్ని వైట్‌హౌస్ కొట్టిపారేయలేదు. ఈ యుద్ధం ప్రభావం ప్రపంచ వాణిజ్యం, ఇంధన సరఫరాలపై తీవ్రంగా పడుతోంది. హార్ముజ్ జలసంధిలో దాడుల భయంతో నౌకల రాకపోకలు తగ్గిపోవడంతో అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు బ్యారెల్‌కు 90 డాలర్లకు చేరాయి. భద్రతా కారణాల దృష్ట్యా పలు షిప్పింగ్ సంస్థలు తమ సర్వీసులను నిలిపివేస్తున్నాయి.

# ఏపీలో 13 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం

ఐటీ మంత్రి నారా లోకేష్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్య పరిష్కారానికి అంతర్జాతీయ విధానాలను పరిశీలించేందుకు మెటా, గూగుల్, ఎక్స్ వంటి దిగ్గజ సంస్థలతో చర్చలు జరపనున్నట్లు లోకేష్ గతంలోనే తెలిపారు. మహిళలు, పిల్లలకు సోషల్ మీడియాను సురక్షితమైన వేదికగా మార్చడమే తమ లక్ష్యమన్నారు. మరోవైపు, వయసు ఆధారంగా సోషల్ మీడియా నియంత్రణపై జాతీయ విధానం తేవాలని కోరుతూ టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఇటీవల కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్‌కు వినతిపత్రం సమర్పించారు.

# ముంబై విమానాశ్రయంలోనే అత్యధికంగా 73 విమానాల రద్దు

### బెంగళూరు, ఢిల్లీ, కోల్‌కతాలో కూడా పలుసర్వీసులు నిలిపివేత

న్యూఢిల్లీ/ముంబై: పశ్చిమాసియా ప్రాంతంలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితుల ప్రభావం భారతదేశ విమాన రవాణాపై కూడా పడింది. భద్రతా కారణాలతో శుక్రవారం దేశంలోని ప్రధాన నగరాల విమానాశ్రయాల్లో అంతర్జాతీయ విమాన సర్వీసులు భారీగా రద్దయ్యాయి. ముంబై, ఢిల్లీ, బెంగళూరు, కోల్‌కతా నగరాల్లో కలిపి మొత్తం 142 విమాన సర్వీసులు నిలిచిపోయినట్లు అధికారులు వెల్లడించారు. ముంబై విమానాశ్రయంలోనే అత్యధికంగా 73 సర్వీసులు రద్దయ్యాయి. బెంగళూరులో 33 విమానాలు, ఢిల్లీలో 29 సర్వీసులు, కోల్‌కతాలో 7 విమానాలు నిలిపివేయబడ్డాయి. పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చే వరకు కొంతకాలం ఈ ప్రభావం కొనసాగవచ్చని విమానయాన వర్గాలు తెలిపాయి. ఇదిలా ఉండగా విదేశాల్లో చిక్కుకుపోయిన ప్రయాణికులను స్వదేశానికి తీసుకురావడానికి కొన్ని విమానయాన సంస్థలు ప్రత్యేక సర్వీసులు ఏర్పాటు చేస్తున్నాయి. స్పైస్‌జెట్ సంస్థ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో చిక్కుకుపోయిన ప్రయాణికులను తరలించేందుకు 14 ప్రత్యేక విమానాలను నడుపుతోంది. ఇక ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సంస్థలు జెడ్డా, మస్కట్ మార్గాల్లో తమ సర్వీసులను మళ్లీ ప్రారంభించాయి. ఆకాశ ఎయిర్ సంస్థ కూడా జెడ్డాకు పరిమిత సంఖ్యలో విమానాలను నడుపుతున్నట్లు తెలిపింది. శనివారం ముంబై, అహ్మదాబాద్, కొచ్చి నగరాల నుంచి జెడ్డాకు ప్రత్యేక సర్వీసులు నడపనున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఇదే సమయంలో అహ్మదాబాద్‌లో జరగనున్న టీ20 ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ నేపథ్యంలో అభిమానుల రద్దీ పెరిగే అవకాశం ఉండటంతో విమానయాన సంస్థలు అదనపు ఏర్పాట్లు చేస్తున్నాయి. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ హైదరాబాద్, ఢిల్లీ, బెంగళూరు, ముంబై నగరాల నుంచి అహ్మదాబాద్‌కు ప్రత్యేక విమానాలను నడపనుంది.

# నేతాజీ ఆశయాలు నేటి యువతకు మార్గదర్శకం

**- ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి**

కల్వకుర్తి, మార్చి 6 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి పట్టణ కేంద్రంలో మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మరియు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతాజీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. నేతాజీ సుభాస్ చంద్రబోస్ దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన మహానేతల్లో అగ్రగణ్యుడని తెలిపారు. “మీరు నాకు రక్తం ఇస్తే నేను మీకు స్వాతంత్ర్యం ఇస్తాను” అనే నినాదంతో యువతను స్వాతంత్ర్య పోరాటంలోకి తీసుకొచ్చిన గొప్ప నాయకుడని పేర్కొన్నారు. ఆయన ధైర్యసాహసాలు, త్యాగం, దేశభక్తి భారత యువతకు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తాయని చెప్పారు. దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ నేతాజీ చూపిన మార్గంలో నడవాలని యువతకు పిలుపునిచ్చారు. మిత్ర ఫౌండేషన్ ద్వారా కల్వకుర్తి పట్టణంలో పేద, మధ్యతరగతి ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ 100 కార్యక్రమాలు పూర్తి చేయడం అభినందనీయం అని తెలిపారు. అలాగే నేతాజీ విగ్రహాన్ని పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేయడం యువతకు స్ఫూర్తినిచ్చే కార్యక్రమమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో



మిత్ర ఫౌండేషన్ ఫౌండర్ కుడుముల చంద్రకాంత్ రెడ్డి, అధ్యక్షులు కుకుడాల శ్రీకాంత్ నేత, ఫౌండేషన్ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# విశ్వశాంతి లో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సంబరాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 6

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు ఘనంగా వీడుకోలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 9వ తరగతి విద్యార్థినీ విద్యార్థులందరూ పదవ తరగతి విద్యార్థులందరికీ వివిధ రకాలైన కనువిందు చేసే ఆటల పోటీలు నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులు పాఠశాలకు తమతో ఉన్న మెమోరీస్, అనుభవాల గురించి ఒక్కొక్కరిగా మాట్లాడి చాలా ఎమోషన్ అయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ ఈ రోజు మన పాఠశాలకు ఒక మధురమైన, అదే సమయంలో కొంచెం బాధాకరమైన రోజు. ఈ పాఠశాల ఆవరణలో ఎన్నో జ్ఞాపకాలను, అనుబంధాలను పెనవేసుకున్న మన విద్యార్థులు ఇక్కడి నుండి కొత్త జీవితంలోకి అడుగుపెడుతున్నారు. నా ప్రియమైన విద్యార్థులారా, మీరు మొదటి తరగతిలో అడుగుపెట్టినప్పటి నుండి, ఈ రోజు బయటకు వెళ్లే వరకు మీ ఎదుగుదలను చూడటం నాకు ఎంతో గర్వంగా ఉంది. ఇక్కడ మీరు నేర్చుకున్న క్రమశిక్షణ, విద్య, నైతిక





విలువలు మీ భవిష్యత్తుకు పునాదులు. జీవితంలో ఎన్నో సవాళ్లు ఎదురవుతాయి. కానీ ఈ పాఠశాల మీకు నేర్పిన పాఠాలు మిమ్మల్ని ముందుకు నడిపిస్తాయి. మీరు అనుకున్న లక్ష్యాలను తప్పకుండా చేరుకుంటారని ఆశిస్తూ, మీరు ఎక్కడికి వెళ్ళినా ఏం చేసినా మీ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, మన పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను. మీ ఉన్నత భవిష్యత్తుకు నా ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్ ఉపాధ్యాయులు మహేష్, రంజిత్ ,అప్సర్ ,వెంకటేష్, రజిత, సంజన, మంజుల , స్రవంతి, కవిత, అనూష, నిహారిక పాల్గొన్నారు.

# పాఠశాలలు, అంగన్వాడీల్లో ఫుడ్ కమిషన్ తనిఖీలు

కల్వకుర్తి మార్చి 6 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి నియోజకవర్గం లోని ఆహార భద్రతా చట్టం అమలు తీరును పరిశీలించేందుకు రాష్ట్ర ఫుడ్ కమిషన్ బృందం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ పర్యటనలో ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, సభ్యుడు గోవర్ధన్ రెడ్డిబృందం వెల్దండ, కల్వకుర్తి మండలాల్లో పలు ప్రభుత్వ గురుకుల పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, రేషన్ దుకాణాలు, ఆసుపత్రులు మరియు రేషన్ గోదాంలను తనిఖీ చేసింది. వెల్దండలోని ఎకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించిన సందర్భంగా విద్యార్థులు పాఠశాలలో ఉన్న సమస్యలను కమిషన్ బృందానికి వివరించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం మెనూ ప్రకారం లేదని కమిషన్ బృందం గుర్తించింది. భోజనం నాణ్యతపై సిబ్బందిని ఫుడ్ కమిషన్ చైర్మన్ ప్రశ్నిస్తూ వారి నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, హాస్టల్ వసతులను మెరుగుపరచాలని అధికారులకు ఆదేశించారు. విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఆహార భద్రతా చట్టం అమలులో ఎక్కడా నిర్లక్ష్యం ఉండకూడదని చైర్మన్ హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకుంటామని కమిషన్ వెల్లడించింది. అనంతరం కల్వకుర్తిలోని పాఠశాలలు, ఆసుపత్రి మరియు రేషన్ బియ్యం గోదాంలను కూడా కమిషన్ బృందం తనిఖీ చేసింది. తర్వాత కల్వకుర్తి తహసీల్దార్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, ఆహార భద్రత విషయంలో తరచూ తనిఖీలు నిర్వహించాలని చైర్మన్ ఆదేశించారు.



# రైతులకు నాణ్యమైన విద్యుత్ :

**- ధర్మోజిగూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మా**

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 06

ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తుందని ధర్మోజిగూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మా అన్నారు. చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన 100కేవి ట్రాన్స్ ఫార్మర్ ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జువ్వి నర్సింహ్మా మాట్లాడుతూ గ్రామ పరిధిలోని వ్యవసాయ భూముల వద్ద 63కేవి ట్రాన్స్ ఫార్మర్ లోవోల్టేజి సమస్యతో రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి దృష్టికి తీసుకెళ్లానన్నారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే విద్యుత్ అధికారులతో మాట్లాడి, నూతన 100కేవి ట్రాన్స్ ఫార్మర్ ను మంజూరు చేయించారన్నారు. ఈ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటుతో రైతులకు లో వోల్టేజ్ సమస్య పరిష్కారంతోపాటు నాణ్యమైన విద్యుత్ అందుతుందన్నారు. సమస్యను వెంటనే పరిష్కరించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఊదరి శ్రీనివాస్, ఐతరాజు శారద లింగస్వామి, రాచకొండ భార్గవ్, రైతులు బత్తుల శ్రీహరి, ఐతరాజు సత్తయ్య, ఊదరి శంకర్, ఐతరాజు శ్రీనివాస్, రాచకొండ కృష్ణయ్య, కొంతం మాధవ రెడ్డి, కొంతం లక్ష్మారెడ్డి, ఐతరాజు శంకర్, పక్కీరు జయలక్ష్మి, కన్నెమోని సుగుణమ్మ, ఐతరాజు బక్కయ్య, కన్నెమోని శ్రీనివాస్, దాసరి శేఖర్, గునుగంటి బాలరాజు, దాచెపల్లి, పాల్గొన్నారు...



# పదవి బాధ్యతలూ చేపట్టిన 2వార్డు కౌన్సిలర్

**- పోలేపల్లి లక్ష్మి ముత్తయ్య**

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 06 చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి తాళ్ల సింగారం గ్రామంలోని 2వ వార్డు కౌన్సిలర్ పోలేపల్లి లక్ష్మి ముత్తయ్య ఘన విజయం సాధించడం జరిగింది. శుక్రవారం రోజున తమ వార్డు కార్యాలయం ప్రారంభం చేసి, పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు అభివృద్ధి నిరంతరం కృషి చేస్తానన్నారు. మౌలిక సదుపాయల కల్పన కోసం పాటుపడుతనన్నారు. వార్డు ప్రజలందరికి ఆదరించి విజయం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను నాయకులు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మారుపాక నరసింహ, నల్ల అంజయ్య, భాజపా పుర ఉపాధ్యక్షుడు నల్ల శివప్రసాద్, నల్ల లింగస్వామి, ఎడ్ల జగన్ భాజపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# వేసవిలో నీటి సమస్యలు రాకుండా చర్యలు

**- సర్పంచ్ అమినా అశోక్ రాథోడ్**

కల్వకుర్తి మార్చి 6 వార్త మిర్రర్ ప్రతినిధి:- రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని జేపల్లి గ్రామపంచాయతీలో గ్రామ ప్రజలకు తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలను గ్రామ సర్పంచ్ అమినా అశోక్ రాథోడ్ చేపట్టారు. ఇందులో భాగంగా నెమలిగుట్ట తండాలో సింగిల్ ఫేజ్ మోటార్‌ను ప్రారంభించినఈ సందర్భంగా సర్పంచ్ అమినా అశోక్ రాథోడ్ మాట్లాడుతూ..వేసవి కాలంలో గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడటం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు మూడవత్ బాషా, మాజీ వార్డ్ సభ్యులు జైపాల్, హరి, మున్నా, నిరంజన్, రాజు, రవి, చందు, రమేష్, నరేష్ తదితరులతో పాటు తండా వాసులు పాల్గొన్నారు.



# అల్లీపూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ప్రారంభం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 6

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ లో వివేకానంద స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్లీపూర్ ప్రీమియర్ లీగ్ (ఏపిఎల్ )సీజన్ 5 ని టాస్ వేసి ప్రారంభిస్తున్న సర్పంచ్ ఎంబారి గౌతమి వెంకటేష్, ఇట్టి కార్యక్రమం లో మజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి, మాజీ పాక్స్ చైర్మన్ యాదవనేని రాజలింగం, మజీ వార్డు సభ్యులు ముజాజ్, పోతు శీను, గ్రామ నాయకులు, వివేకానంద స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



# భారీగా నల్ల బెల్లం పట్టివేత

**- 600 కేజీల నల్ల బెల్లం స్వాధీనం**

**- వాహనాలు సీజ్,ఒకరు అరెస్టు**

కల్వకుర్తి, మార్చి 6 వార్త మిర్రర్ ప్రతినిధి:- తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా కల్వకుర్తి సర్కిల్ పరిధిలో అధికారులు విస్తృతంగా దాడులు నిర్వహించారు. వంగూరు మండలం తిరుమలగిరి తండాలో అక్రమ నాటు సారా తయారీకి ఉపయోగిస్తున్న నల్ల బెల్లం నిల్వలపై దాడి చేసి సుమారు 600 కిలోల నల్ల బెల్లం మరియు 4 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకున్నారు. రెండు బైకులను సీజ్ చేసి, మూడవత్ హనుమంతు అనే వ్యక్తిని అరెస్టు చేశారు. అనంతరం అతనిని కల్వకుర్తి సబ్ జైలుకు రిమాండ్‌కు తరలించారు. ఈ దాడులు తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కమిషనర్ హరికిరణ్, ఎన్‌ఫోర్స్మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాద్రి ఆదేశాల మేరకు మార్చి 5 నుంచి 19 వరకు జరుగుతున్న ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా నిర్వహించబడ్డాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డిప్యూటీ కమిషనర్ విజయ్ భాస్కర్ రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా ఎక్సైజ్ అధికారి గాయత్రి ఆధ్వర్యంలో ఈ దాడులు చేపట్టారు. ఒకసారి నేరానికి పాల్పడి మళ్లీ అదే నేరం చేస్తే రూ.1 లక్ష వరకు జరిమానా విధిస్తామని అధికారులు హెచ్చరించారు. ఈ దాడుల్లో సీఐ వెంకట్ రెడ్డి,జబ్బర్, ఎస్సై వివేక్‌తో పాటు సిబ్బంది జనార్ధన్, పరశురాం, జ్యోతి పాల్గొన్నారు.



## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ఘనంగా కుంకుమ పూజలు

వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి ఫిబ్రవరి 6

జగిత్యాల పట్టణశీ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో తేదీ: 06.03.2026, ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, శుక్రవారం తదియ పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్థోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం, అమ్మ వారి ప్రసాదం, తాంబూలం ప్రసాదం ఆలయ పూజారి ఆశీర్వచనములతో బహుకరించడం జరిగినది. తదనంతరం అమ్మ వారికి ముడుపులు కట్టారు. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ల రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వోడ్నాల శ్రీనివాస్, మహిళా సమితి సభ్యులు వొడ్నాల లత, గీత, అన్నపూర్ణ, సంధ్య, వనిత, మాధురి, హర్షిణి, అన్నపూర్ణ, రాణి, భాగ్య లక్ష్మి, పుష్పలత, గంగవ్వ, అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ పట్టణ అభివృద్ధి స్వచ్ఛతకై 99 రోజుల ప్రణాళిక ప్రారంభం







వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 06

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "99 రోజుల కార్యాచరణ ప్రణాళిక" (ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక) చౌటుప్పల్ పురపాలక సంఘంలో శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మొ గుదాల పావని, వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, మరియు కమిషనర్ జి. వెంకట్రామిరెడ్డి కొత్తగా ఏర్పడిన కౌన్సిల్ బృందం, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి సందేశం మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మొగుదాల పావని ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. పట్టణాల సమగ్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందేశం పిలుపునిచ్చింది.ప్రతిజ్ఞ: మున్సిపల్ కమిషనర్ జి. వెంకట్రామిరెడ్డి కొత్తగా ఎన్నుకోబడిన కౌన్సిలర్లు, కార్యాలయ సిబ్బంది పారిశుధ్య కార్మికుల చేత పట్టణ పరిశుభ్రత అభివృద్ధిపై ప్రతిజ్ఞ చేయించారు.ప్రజా ప్రతినిధుల ప్రసంగంఈ సందర్భంగా చైర్ పర్సన్ మొగుదాల పావని మాట్లాడుతూ అందరి సహకారంతో చౌటుప్పల్ పట్టణాన్ని అభివృద్ధి దిశలో నడిపిస్తాం. స్థానిక ఎమ్మెల్యే సహకారంతో 'స్వచ్ఛ చౌటుప్పల్' సాధనకై శక్తివంచన లేకుండా కృషి చేస్తాం" అని తెలిపారు.వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్ మాట్లాడుతూ వేగంగా విస్తరిస్తున్న చౌటుప్పల్ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది. అధికారులు, సిబ్బంది, మరియు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ, తమ తమ విధులను సక్రమంగా నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, పారిశుధ్య విభాగం అధికారులు, మున్సిపల్ సిబ్బంది మరియు పారిశుధ్య కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# సామాజిక న్యాయం, ప్రాతినిధ్యమే ప్రజాస్వామ్యానికి పునాదులు: ఓయూ వీసీ కుమార్ మొలుగరం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 6 : సామాజిక న్యాయం, సమానత్వం మరియు సరైన ప్రాతినిధ్యం శక్తివంతమైన ప్రజాస్వామ్యానికి పునాదులని ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ సీనియర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం పేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్ కాలేజీలోని రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సామాజిక న్యాయం, సవాళ్లు, భవిష్యత్ కార్యాచరణ" అంశంపై శుక్రవారం ఓయూ లో జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ కుమార్ మొలుగరం మాట్లాడుతూ చారిత్రకంగా వెనుకబడిన వర్గాలకు విద్య, ఉపాధి మరియు పాలనలో సమాన అవకాశాలు కల్పించడం భారత రాజ్యాంగ లక్ష్యమని అన్నారు. రాష్ట్ర జనాభాలో అధిక శాతం ఉన్న బీసీలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించడం అవసరమని పేర్కొన్నారు. సదస్సులో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీలకు జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీఐఎఫ్ అధ్యక్షుడు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి. చిరంజీవులు వెనుకబడిన వర్గాల సాధికారతకు రాజ్యాంగపరమైన రక్షణలు అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పి.ఎల్. విశ్వేశ్వరరావు, ప్రొఫెసర్ ఎస్. సుదర్శన్ రావు, ప్రొఫెసర్ ఎం. స్వర్ణలత తదితర విద్యావేత్తలు బీసీ రిజర్వేషన్లపై వివిధ కోణాల్లో విశ్లేషణ చేశారు. కార్యక్రమాన్ని అసోసియేట్ ప్రొఫెసర్ డా. చలమల్ల వెంకటేశ్వర్లు నిర్వహించగా, ప్రొఫెసర్ ఎం. కృష్ణ కుమార్, డా. సబావత్ రవి తదితరులు పాల్గొన్నారు. వివిధ విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు, పరిశోధకులు, సామాజిక కార్యకర్తలు మరియు బీసీ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.




# మహిళలు ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వం లక్ష్యం

**వివిధ గ్రామాలలో మహిళా సంఘం భవనాల నిర్మాణానికి భూమి పూజ**

**జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్**





వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 6

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ధర్మాజీ పెట్ గ్రామంలో10లక్షలతో వెలుగు కీర్తి మహిళ సంఘం, కట్కాపూర్ గ్రామంలో 10లక్షల చొప్పున 20లక్షల నిధులతో సౌమిత్రి,లక్ష్మీ నరసింహ మహిళా సంఘం భవనం నిర్మాణానికి, వస్తాపూర్ గ్రామంలో 10లక్షల నిధులతో దుర్గామాత మహిళా సంఘం నూతన భవన నిర్మాణానికి భూమి పూజన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వం లక్ష్యం. మహిళల కేంద్రంగా వారి పేరు మీదనే రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగింది. మహిళలు వడ్డీలేని రుణాలు సద్వినియోగం చేసుకోవాలి. మహిళలు పారిశ్రామికవేత్తలు గా వ్యాపారస్తులు గా మారాలి. మహిళా అభివృద్ధి కి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది.10 లక్షల చొప్పున 4 మహిళా సంఘాల కు నేడు భూమిపూజ చేయటం ఆనందదాయకం. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం చాలా మంచిది అని, నూతన ప్రజా ప్రతినిధులు ఇట్టి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా ప్రజల మన్ననలు పొందుతారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, పారిశుధ్యం, త్రాగు నీరు, తదితర కార్యక్రమాలపై 99రోజుల కార్యాచరణ ను సద్వినియోగం చేసుకోవాలి. అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయం చేసుకోవాలని, ప్రజల సహకారం తో గ్రామ అభివృద్ధి సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ గౌతం రెడ్డి, ఎంపీడీవో చిరంజీవి, ఎంపీవో సుష్మా, సర్పంచ్ లు గంగారెడ్డి, గూగులోతు తిరుపతి, పడాల పూర్ణిమ, ఉప సర్పంచ్ లు అంజాద్, గణేష్, సంజీవ్, మాజీ ఎంపీపీ లావుడ్యా సంధ్యారాణి సురేందర్ నాయక్, మండల సర్పంచుల ఫోరం బెజ్జంకి మోహన్, మండల నాయకులు రవీందర్రావు, కోల శ్రీనివాస్ ఏనుగు మల్లారెడ్డి, రాజమౌళి, రాజిరెడ్డి, షేక్ ముజాహిద్, ధర్మరాజు, హరీష్, వెంకటేశ్, చిరంజీవి, మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్, శేఖర్ రెడ్డి, శ్రీదర్ రెడ్డి, ధర్మరాజు మల్లయ్య, బాపన్న అభి, రాజశేఖర్, గంగరాజం, తిరుపతి, ఏఈ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# పసిడి ప్రియులకు సూపర్ గుడ్‌న్యూస్.. భారీగా పడిపోయిన బంగారం ధర.. కొనుగోలుకు ఇదే సరైన సమయమా?

దేశంలో పసిడి పరుగులు రివర్స్ బాటపట్టాయి. గత వారం పది రోజులుగా వరుసగా తగ్గుతూ వస్తున్నాయి. నేడు బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. ఈ వారం ప్రారంభంలో సరికొత్త రికార్డు గరిష్ఠ స్థాయిలను తాకిన పసిడి ప్రస్తుతం డౌన్‌ఫాల్ దిశగా సాగుతోంది. భారీగా తగ్గుతోంది. భారతదేశంలో – ఈరోజు 24 క్యారెట్ల బంగారం ధర (1 గ్రాము) రూ.16,112లు ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర (1 గ్రాము) రూ.14,769లకు చేరింది. ఇక దేశంలోని ప్రధాన నగరాలు, పట్టణాల్లో ఇవాళ్టి బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఇక్కడ తెలుసుకుందాండదేశంలో పసిడి పరుగులు రివర్స్ బాటపట్టాయి. గత వారం పది రోజులుగా వరుసగా తగ్గుతూ వస్తున్నాయి. నేడు బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. ఈ వారం ప్రారంభంలో సరికొత్త రికార్డు గరిష్ఠ స్థాయిలను తాకిన పసిడి ప్రస్తుతం డౌన్‌ఫాల్ దిశగా సాగుతోంది. భారీగా తగ్గుతోంది.




# .క్కువ ధరకు పెట్రోల్ కావాలా? అయితే ఇలా చేయండి.. డబ్బు ఆదా!




పెరుగుతున్న ఇంధన ధరల మధ్య పెట్రోల్, డీజిల్ ఖర్చులను తగ్గించుకోవడానికి ఇంధన క్రెడిట్ కార్డులు ఉత్తమ మార్గం. ఈ ప్రత్యేక కార్డులు ఇంధన కొనుగోళ్లపై రివార్డ్ పాయింట్లను, సర్‌ఛార్జ్ మాఫీని అందిస్తాయి. ఇండియన్ ఆయిల్ వంటి సంస్థలతో కో-బ్రాండెడ్ కార్డులు అధిక ప్రయోజనాలను కల్పిస్తాయి.పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరల మధ్య మీ ఇంధన ఖర్చులను తగ్గించుకోవాలనుకుంటే, కో-బ్రాండెడ్ ఇంధన క్రెడిట్ కార్డులు బెస్ట్ ఆప్షన్ అవ్వొచ్చు. చాలా క్రెడిట్ కార్డులు సాధారణంగా ఇంధన ఖర్చులపై రివార్డ్ పాయింట్లను అందించవు, పెట్రోల్, డీజిల్ నింపేటప్పుడు అదనపు ప్రయోజనాలను అందించే కొన్ని ప్రత్యేక కార్డులు ఉన్నాయి. పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేసే వారి కోసం ఇంధన క్రెడిట్ కార్డులు ప్రత్యేకంగా రూపొందించబడ్డాయి. ఈ కార్డులను ఉపయోగించి పెట్రోల్ పంపులలో చెల్లింపులు రివార్డ్ పాయింట్లను పొందుతాయి. ఈ పాయింట్లను పెట్రోల్, డీజిల్ కొనుగోళ్లకు రీడీమ్ చేసుకోవచ్చు. చాలా కార్డులు ఇంధన సర్‌ఛార్జ్‌లను కూడా మాఫీ చేస్తాయి, ఇది వినియోగదారులకు అదనపు పొదుపును అందిస్తుంది. ప్రతి నెలా ఇంధనం కోసం చాలా ఖర్చు చేసే వారికి, ఈ కార్డులు దీర్ఘకాలంలో గణనీయమైన పొదుపును అందించగలవు. అత్యంత లాభదాయకమైన ఇంధన క్రెడిట్ కార్డులను సాధారణంగా ప్రధాన చమురు మార్కెటింగ్ కంపెనీలతో కలిసి జారీ చేస్తారు, వీటిలో ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియం, హిందూస్తాన్ పెట్రోలియం వంటి బ్రాండ్లు ఉన్నాయి. ఇటువంటి కో-బ్రాండెడ్ కార్డులు ఆ కంపెనీ పెట్రోల్ పంపులలో ఇంధనం నింపినందుకు అధిక రివార్డ్ పాయింట్లను అందిస్తాయి. అందువల్ల ఒక కస్టమర్ అదే బ్రాండ్ పెట్రోల్ పంపులలో నిరంతరం ఇంధనం నింపుకుంటే, వారు ఎక్కువ ప్రయోజనాలను పొందవచ్చు. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఇంధన క్రెడిట్ కార్డ్ కొనుగోలు చేసేటప్పుడు, కేవలం రివార్డ్ పాయింట్లపైనే నిర్ణయం తీసుకోకూడదు. నెలవారీ పరిమితి, రివార్డ్ పాయింట్ విలువ, వార్షిక రుసుములు వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవడం చాలా ముఖ్యం. కొన్ని కార్డులు ఇంధనంతో పాటు కిరాణా సామాగ్రి, యుటిలిటీ బిల్లులు లేదా ఇతర రోజువారీ ఖర్చులకు అదనపు రివార్డులను అందిస్తాయి. ఇది కార్డు యొక్క మొత్తం ప్రయోజనాలను మరింత పెంచుతుంది.ఇంధన క్రెడిట్ కార్డుల ద్వారా సంపాదించిన రివార్డ్ పాయింట్లను పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేసేటప్పుడు నేరుగా ఉపయోగించవచ్చు లేదా ఇంధన వోచర్‌లుగా మార్చవచ్చు. అయితే ఈ పాయింట్లకు గడువు తేదీ ఉంటుంది, కాబట్టి వినియోగదారులు వాటిని క్రమానుగతంగా రీడీమ్ చేసుకోవాలి. సరిగ్గా ఉపయోగించినట్లయితే, ఇంధన క్రెడిట్ కార్డులు పెట్రోల్, డీజిల్ ఖర్చులను గణనీయంగా ఆదా చేయడంలో మీకు సహాయపడతాయి.

# ఎక్కడో క్షిపణుల మోత.. ఇక్కడ వంటింట్లో అంటుకున్న మంట.. పొంచి ఉన్న ఆర్థిక విపత్తు..!




యుద్ధం పేరెత్తగానే.. సరాసరి వంటింట్లోకే ప్రైస్ బాంబ్ వచ్చి పడుతుంది. చాలా మందికి ఓ డౌట్. క్షిపణులు పడేది అక్కడెక్కడో కదా.. నిజంగానే ఇక్కడ ధరలు పెరుగుతాయా అని..! కచ్చితంగా పెరుగుతాయి. అలాగే తగ్గుతాయి కూడా. మీరు ఉంటున్నది హైదరాబాద్ కావొచ్చు, విజయవాడ లేదా విశాఖ కావొచ్చు. ఒక్కో గుడ్డు దాదాపు 7 రూపాయలకు కొని ఉంటారు. ఇప్పుడెళ్లి షాప్‌లో అడగండి. ఐదు రూపాయలకొకటి ఇస్తానంటాడు. వద్దంటే అరటి పండ్లు కొని తెస్తారు ఇంట్లో వాళ్లు. కారణం.. మహా అయితే ఈ మూడు నాలుగు రోజుల్లోనే అరటిపండ్ల ధరలు విపరీతంగా పడిపోబోతున్నాయి. అవేనా.. ఉల్లి, కూరగాయల ధరలు సైతం దిగిరాబోతున్నాయి. ఇదంతా విన్నాక సామాన్యుడు సంబరపడొచ్చు. కాని, మరో రూపంలో వాత పెట్టబోతోంది యుద్ధం. గ్యాస్ బుక్ చేసి దాదాపు వారం అవుతోంది ఇంకా రావట్లేదని ఎదురుచూసే రోజులూ చూస్తాం. యూరియా కోసం మళ్లీ బారులు తీరడం చూసినా చూడొచ్చు. యూరియా కొరత వస్తే.. దిగుబడి తగ్గొచ్చు. అంటే.. దేశంలో నిత్యావసర సరుకు ధరలు భగ్గుమనడం చూడబోతున్నాం. అన్నిటికి మించి.. ఎగుమతులపై ఆధారపడిన పరిశ్రమలు తలపట్టుకోవడమూ చూస్తాం. ఓవరాల్‌గా.. ఈ యుద్ధం సామాన్యుడిపై పెద్ద ప్రభావమే చూపించబోతోంది. ఇంతకీ వేటి ధరలు పెరుగుతాయి, ఏవి తగ్గుతాయి? డిటైల్డ్‌గా చూద్దాం..!గల్ఫ్ దేశాలు ఏం కొనాలన్నా.. చివరికి మంచినీళ్లు కొనుక్కోవాలన్నా వాళ్ల దగ్గర ఉన్న ఆయిల్ అండ్ గ్యాస్ అమ్ముకోవాల్సిందే..! అంటే.. భారత్, ఇతర దేశాల నుంచి పళ్లు, కూరగాయలు వెళ్లాల్సిందే. ఒక వారానికి మించి గానీ గల్ఫ్‌కు సరుకులు వెళ్లకపోతే.. అక్కడ పుట్టేది ఆకలి రాజ్యమే. ఇది తెలిసి కూడా.. షిప్పులను రానివ్వడం లేదు. ఈ నష్టం ఒక్క గల్ఫ్‌కే కాదు.. మన రైతులకు కూడా పెద్ద కష్టాన్ని తెచ్చి పెట్టబోతోంది. అరటి పండ్లు, కోడిగుడ్ల గురించే మాట్లాడుకున్నాం ఇప్పటి వరకు. కాని, ఎంత మంది రైతులు, ఎన్ని పరిశ్రమలు ఎఫెక్ట్ అవబోతున్నాయో తెలుసా? ఇక ముహూర్తాలు మొదలైనట్టే కదా. కొత్త ఇంటిని ఎప్పుడు హ్యాండోవర్ చేస్తారని బిల్డర్‌ని అడిగారనుకోండి. తటపటాయించొచ్చు. చిన్న బిల్డర్లు ఎప్పుడు చేతికి తాళాలు ఇవ్వగలమో చెప్పలేని స్టేజ్‌లో ఉంటారు. కారణం.. యుద్ధం. రియల్ ఎస్టేట్ వరకూ వార్ ఎఫెక్ట్ తాకిందంటే.. ఇక మిగతా వాటి సంగతి? ఆలోచించక్కర్లేదు. అది కాదు, ఇది లేదు అనకుండా ప్రతి ఒక్క రంగంపైనా ఇంపాక్ట్ చూపించబోతోంది. యుద్ధం కేవలం సరిహద్దులకు పరిమితం కాదు. అది సామాన్యుడి వంటింటి నుంచి దేశ ఆర్థిక వ్యవస్థ మూలాల వరకు పెను ప్రభావం చూపుతుంది. యుద్ధం వల్ల పెరిగే భయాందోళనలు ఊహలు కావు. అవి వాస్తవ రూపం దాల్చడానికి ఎంతో సమయం పట్టదనిపిస్తుంది.